AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, నియోజకవర్గం ఇన్చార్జీలు, మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్: యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి: 02, సంచిక: 226 కర్నూలు: ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్: 9441626873, 8333857773, 25 ఆగష్టు 2024 పేజీలు: 8, వెల: రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, guntur, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## భారత జీడీపీకి రూ.5 లక్షల కోట్లను అందించిన అంతరిక్ష రంగం

ఇస్రో (అఖండ భూమి)




## సూర్యలంక ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా.. వైద్యులకు కీలక సూచన

బాపట్ల (అఖండ భూమి)




## ఎన్ కన్వెన్షన్ ఇష్యూ..

2 పేజీ లో

## నాగార్జున పిటిషన్ పై హైకోర్టు సంచలన నిర్ణయం



తెలంగాణ (అఖండ భూమి)
ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వెంటనే కూల్చివేతలు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

మాదాపూర్ లోని తుమ్మిడి చెరువును కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించారనే ఫిర్యాదులతో శనివారం ఉదయం హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. హైడ్రా చర్యపై ఎన్ కన్వెన్షన్ యజమాని, ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. ఈ

ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా

# వన మహోత్సవం

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి (అఖండ భూమి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 30 వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పండుగ వాతావరణంలో జరిగే ఈ




## ఏ పార్టీ వారైనా.. చెరువుల ఆక్రమణపై

### సమాచారం ఇవ్వండి: పొన్నం కీలక వ్యాఖ్యలు

తెలంగాణ (అఖండ భూమి)
రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల ఆక్రమణపై సమాచారం ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాలని జంట నగరాలతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైతే చెరువులు ఆక్రమణకు గురయ్యాయానే




## తెలంగాణలో మంకీ పాక్స్ కేసులపై డీహెచ్ కీలక ప్రకటన

తెలంగాణ(అఖండ భూమి)
కరోనా ప్రళయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచ దేశాలను మంకీ పాక్స్ సవాలు విసురుతున్నది. ఈ వైరస్ విషయంలో ఇప్పటికే డబ్ల్యూహెచ్ఓ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించగా మంకీపాక్స్ కేసులు మన పొరుగు దేశాలలోనూ క్రమంగా పెరుగుతుండటం ఆదోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో




## అమరావతి నిర్మాణం పనులకు ముహూర్తం ఫిక్స్..

## నాలుగేళ్లలో పూర్తి

2 పేజీ లో

### మంత్రి నారాయణ

అమరావతి (అఖండ భూమి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అయిన అమరావతి నిర్మాణంపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 1 నుంచి రాజధాని అమరావతి నిర్మాణ



## ఎసెన్షియల్ మృతుల కుటుంబాలకు వైసీపీ ఆర్థిక సాయం




అచ్యుతాపురం(అఖండ భూమి)
ఏపీలోని అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో 30 మందికి పైగా తీవ్ర గాయాలు కాగా.. వారు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించగా.. అధికారులు ఎసెన్షియల్

## బిల్డర్ల అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్..

### మంత్రి నారాయణ




కృష్ణా జిల్లా (అఖండ భూమి)
బిల్డర్ల అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ తీసుకొస్తామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్,

## మా నిధులు ఏపీ ఖాతాల్లో వేశారు.. కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి విజ్ఞప్తి

ఢిల్లీ (అఖండ భూమి)
విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు.

శనివారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను నిర్మలా



# వన మహోత్సవం

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ సంస్థలు అధికారులు పాల్గోనాలని పవన్ కళ్యాణ్ కోరారు. అలాగే కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా..రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించవచ్చని.. 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇచ్చిందని.. తొలివిడతలో రూ.15.4 కోట్లు వచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కాగా డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికారులు ఈ నెల 30న జరిగే వన మహోత్సవ కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లను చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది.

# భారత జీడీపీకి రూ.5 లక్షల కోట్లను అందించిన అంతరిక్ష రంగం

ప్రస్తుతం అంతరిక్ష రంగంలో భారత్ దూసుకుపోతుంది. కొత్త ప్రయోగాలను చేపడుతూ వాటిని విజయవంతం చేస్తూ ప్రపంచ దేశాలకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో గత 10 సంవత్సరాలలో భారత అంతరిక్ష రంగం దేశ జీడీపీకి రూ.5 లక్షల కోట్ల(60 బిలియన్లడాలర్లు ) ఆర్థిక సహకారాన్ని అందించడంతో పాటు 4.7 మిలియన్ ఉద్యోగాలను సృష్టించిందని ఒక నివేదిక తెలిపింది. ఇదే సమయంలో భారత్, తన అంతరిక్ష రంగంపై రూ. 1 లక్ష కోట్ల(13 బిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టింది, ఫలితంగా ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల ద్వారా, ఈ రంగం జాతీయ జీడీపీకి రూ.5 లక్షల కోట్లను ఇవ్వడంతో పెట్టుబడులకు తగిన ఫలితం లభించిందని ఇస్రో చేత నియమించబడిన గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ నోవాస్పేస్ పేర్కొంది. అంతరిక్ష రంగంలో పెట్టుబడుల ద్వారా వచ్చిన ప్రతి డాలర్ దేశ ఆర్థిక వ్యవస్థకు అదనపు 2.54డాలర్లు పరోక్ష, ప్రేరేపిత ప్రయోజనాన్ని అందించింది. గత కొన్నేళ్లుగా ఈ రంగంలో ఉద్యోగ కల్పన కూడా భారీగా పెరిగింది. ప్రభుత్వం, ప్రైవేటు రంగం ద్వారా నేరుగా 96,000 మందికి ఉపాధి లభించింది. నివేదిక ప్రకారం, ఈ రంగం అంచనా ఆదాయాలు 2014లో 3.8 బిలియన్ల డాలర్లు నుండి, 2023లో 6.3 బిలియన్లడాలర్లు కు చేరాయి. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల ద్వారా రోజుకు ఎనిమిది లక్షల మంది మత్స్యకారులు లబ్ధి పొందుతుండగా, దాదాపు 1.4 బిలియన్ల భారతీయులు ఉపగ్రహ ఆధారిత వాతావరణ సూచనల ప్రయోజనాన్ని పొందుతున్నారని నివేదిక హైలెట్ చేసింది. అలాగే, ఈ రంగంలో స్టార్టప్‌లు వేగవంతమైన వృద్ధిని కనబరుస్తున్నాయని పేర్కొంది.

# సూర్యలంక ఘటనపై సీఎం ఆరా..

శనివారం ఉదయం.. సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో అనూహ్య ఘటన చోటు చేసుకుని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యాలయంలో ల్యాబ్ నుంచి మిస్ అయిన కెమికల్ పౌడర్ నుంచి వెలువడిన విషవాయువు పీల్చడంతో దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన టీచర్లు విద్యార్థులను హుటాహుటిన బాపట్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. కెమికల్ పౌడర్ పీల్చి 30 మంది విద్యార్థుల అస్వస్థతకు గురైన విద్యార్థుల పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించాలని.. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

# తెలంగాణలో మంకీ పాక్స్ కేసులపై డీహెచ్ కీలక ప్రకటన

మంకీ పాక్స్ కేసులపై తెలంగాణ డీహెచ్ డా.రవీంద్ర నాయక్ కీలక ప్రకటన చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన మన రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలేదని వెల్లడించారు. మంకీ పాక్స్ వైరస్ విషయంలో అప్రమత్తంగా ఉన్నామని హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో మంకీ పాక్స్ కోసం ప్రత్యేకంగా ఐసోలేషన్ బెడ్స్ ఏర్పాటు చేశామన్నారు. వాతావరణంలోని మార్పుల కారణంగా దోమలతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, హెచ్ 1, ఎన్ 1 వంటి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు.

# ఏ పార్టీ వారైనా.. చెరువుల ఆక్రమణపై

సమాచారం ఆ స్థానిక ప్రజలకు తెలిస్తే దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకురండని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, ఎంత పెద్ద వాళ్ళు ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమణకు గురైతే అక్కడ సంబంధిత అధికారులు వచ్చి చర్యలు తీసుకుంటారని సూచించారు. ఈరోజు సమాజంలో మన బాధ్యతగా మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే వరం ఇదన్నారు. మీ ప్రాంతంలో ఎక్కడ ఆర్టీఏ ద్వారా తీసుకున్న పూర్వీకుల దగ్గర నుంచి వచ్చిన వారసత్వపు చెరువులు ఎక్కడెక్కడ ఉన్నయో చెరువులు ఆక్రమణకు గురైతే ఎంత పెద్ద వారైనా ఏ పార్టీ వారైనా సమాచారాన్ని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు జరుగుతున్న కార్యక్రమంలో జంట నగరాల్లో హైదరాబాద్, రంగారెడ్డి ప్రజలు ప్రకృతిని భవిష్యత్ తరానికి చెరువులను కాపాడుకోవడానికి ఈ ప్రక్రియలో స్వచ్ఛందంగా మీ ప్రాంతంలోని చెరువులను రక్షించుకోవడానికి ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఎవరి మీద కక్ష పూరితంగా, వ్యక్తిగతంగా ఉద్దేశ్య పూర్వకంగా వ్యక్తుల మీద పార్టీల మీద జరుగుతున్న పోరాటం కాదన్నారు. ప్రభుత్వం పరివర్తన తేవాలని చేస్తున్న చర్య అని, తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో తీసుకున్న చర్య అని, ఎక్కడెక్కడైతే చెరువుల ఆక్రమణకు గురయ్యాయో అక్కడ సమాచారం ఇవ్వాలన్నారు.

# ఎన్ కన్వెన్షన్ ఇష్యూ..

## నాగార్జున పిటిషన్ పై హైకోర్టు సంచలన నిర్ణయం

సందర్భంగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పి.శ్రీరఘురామ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అంశాలు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఎన్ కన్వెన్షన్ ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని, పూర్తిగా పట్టాభూమిలోనే నిర్మాణాలు చేపట్టిందని కోర్టుకు వివరించారు. గతంలోనే ఎన్ కన్వెన్షన్ ఆక్రమణలకు పాల్పడిందని నోటీసులు ఇస్తే దానిపై హైకోర్టును ఆశ్రయించామని, ఆ సమయంలో స్టే కూడా ఉందని, ఆ స్టే నోటీసులను లెక్క చేయకుండా తాజా కూల్చివేతలపై ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కన్వెన్షన్ హాల్ ను కూల్చివేశారని వాదించారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారని కోర్టుకు తెలుపగా వాదనలు విన్న న్యాయస్థానం కూల్చివేతలను ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇవాళ ఉదయం ఎన్ కన్వెన్షన్ హాల్ ను కూల్చివేసిన హైడ్రా అధికారులు ఆ పరిసర ప్రాంతాల్లో తుమ్మిడి చెరువును ఆక్రమించుకుని చేపట్టిన మరికొన్ని నిర్మాణాలను సైతం కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది.

## అమరావతి నిర్మాణం పనులకు ముహూర్తం ఫిక్స్..

# నాలుగేళ్లలో పూర్తి

పనులు ప్రారంభం అవుతాయని కీలక అప్ డేట్ ఇచ్చారు. అలాగే రాజధాని నిర్మాణం కోసం రూ. 60 వేల కోట్లు ఖర్చు అవుతుందని.. వచ్చే నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. అలాగే రాజధానితో పాటు 26 జిల్లాల అభివృద్ధి కూడా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన వైసీపీ పార్టీ మూడు రాజధానులను ఏర్పాటు చేస్తామని.. అమరావతిని పట్టించుకోలేదు. దీంతో రాష్ట్ర ప్రజలు ఆ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశవ్యాప్తంగా రాజధాని లేని రాష్ట్రంగా అప్రతిష్టను మూటగట్టుకొవడంతో.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓటమి చవిచూసిన విషయం తెలిసిందే. అయితే 2024 ఎన్నికల్లో అధికారంలోకి రాగానే అమరావతిని రాష్ట్ర రాజధానిగా నిర్మిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు ప్రారంభించింది. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తొలగించి రాష్ట్ర రాజధానిగా అమరావతిని కూటమి ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

# బిల్డర్ల అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్.. మంత్రి నారాయణ

పట్టణభివృద్ధి శాఖమంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

కంకిపాడులో జరిగిన కెడ్రాయ్ సౌత్ కాన్ 2024 సమ్మిట్ కు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగిన ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి బిల్డర్లు, కాంట్రాక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో చాలామంది నిర్మాణ రంగం వైపు చూస్తున్నారని, ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. అలాగే నిర్మాణ రంగ అభివృద్ధి కోరకు అధికారులతో సమీక్ష జరుపుతున్నట్లు తెలిపారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. అంతేగాక ఈ సాఫ్ట్ వేర్ తో మున్సిపల్ శాఖ సహా అన్ని శాఖల సాఫ్ట్ వేర్ లను అనుసాందానించి సింగిల్ విండో అనుమతులు తీసుకొస్తామని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.60 వేల కోట్లు ఖర్చు అవుతుందని, సాధ్యమైనంత త్వరగా అమరావతిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని, అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్దే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారాయణ వెల్లడించారు.

# మా నిధులు ఏపీ ఖాతాల్లో వేశారు.. కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి విజ్ఞప్తి

సీతారామన్ కు వివరించామన్నారు. 2024-15 లో ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధులు ఏపీ ఖాతాలోనే వేశారని అందులోని తెలంగాణ వాటా నిధులు తిరిగి వెనక్కి ఇవ్వాలని కోరారమన్నారు. 2019-20 నుంచి ఇప్పటి వరకు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సంబంధించి కేంద్రం నిధులు రాష్ట్రానికి అందలేదని వాటిని కూడా విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. మొత్తం తెలంగాణ ప్రభుత్వం 8 అంశాలపై కేంద్ర మంత్రిని కోరగా వాటిపై ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. వీటి పరిష్కారం కోసం త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు.

తెక్కలు తీస్తున్నాం.. తాట తీస్తాం:

హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చెరువులు ఆక్రమణలకు గురికాకూడదనే హైడ్రా ఏర్పాటు చేశామని హైడ్రా ఏర్పాటును ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చాకే చర్యలు తీసుకుంటున్నామని, 2014 నుంచి 2023 మధ్య చెరువులు భారీగా ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఈ ఆక్రమణల వెనుక పెద్ద పెద్ద వ్యక్తులు, వ్యవస్థలు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆక్రమించిన వారితో పాటు వారికి సహకరించిన వారిని వదిలేది లేదన్నారు. ఇప్పటికే శాటిలైట్ ఫోటోలు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని సంవత్సరాల వారీగా డేటా మొత్తాన్ని ప్రజల ముందు ఉంచుతామన్నారు. 2014కు ముందు నగరంలో చెరువులు ఎలా ఉన్నాయి? ఆ తర్వాత ఎంత ఆక్రమణకు గురయ్యాయో వివరిస్తామన్నారు. ఇందులో అధికార పార్టీనా, ప్రతిపక్ష పార్టీనా అనే అంశం కాకుండా ప్రజలకు చెందిన నగరాన్ని, చెరువులను కాపాడటం ప్రభుత్వం బాధ్యత అన్నారు.

# మహిళా కమిషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత.. కేటీఆర్‌కు నిరసన సెగ

తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్(బుద్ధ భవన్) ఆఫీస్ వద్ద శనివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన ఇవాళ కమిషన్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను మహిళ కాంగ్రెస్ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేటీఆర్ మహిళలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ మహిళా నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత కమిషన్ కార్యాలయం వద్ద బైఠాయించింది. మరోవైపు కేటీఆర్‌తో పాటు వచ్చిన బీఆర్ఎస్ మహిళ లీడర్లు, కార్పోరేటర్లు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే అక్కడ తోపులాటతో హైటెన్షన్ వాతావరణం మొదలైంది. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తెచ్చారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. కాగా, కేటీఆర్‌ను మాత్రమే మహిళ కమిషన్ ఆఫీస్‌లోకి పోలీసులు అనుమతి ఇచ్చారు.



# వినియోగదారులకు ఉచితంగా ఇసుక

**-సమాచారం, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెం. 08514 242011, ఇమెయిల్: dmgonandyalsandcomplaints@gmail.com**

**-అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా.. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







నంద్యాల, ఆగస్టు 24 **(అఖండ భూమి)** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిణీ ప్రక్రియలో భాగంగా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి నియంత్రణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఇసుక విధాన పటిష్ట అమలుపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి జిల్లాస్థాయి స్టాండ్ కమిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గనుల శాఖ ఏడి రామచంద్ర, నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి, డిటిసి శివారెడ్డి, కేసీ కెనాల్ ఈఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని, నంద్యాల జిల్లాలో ఇసుక నిల్వలు, స్టాక్ పాయింట్ లు లేని కారణంగా సమీప జిల్లాలైన కర్నూలు జిల్లాలోని సి.బెళగల్ మండలంలోని సుంకేసుల బ్యారేజీ, కడప జిల్లాలోని కొండాపురంలలో నిల్వ ఉన్న స్టాక్ పాయింట్ ల నుండి లోడింగ్, రవాణా చార్జీలతో వినియోగదారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. స్టాక్ పాయింట్ ల నుండి ఇసుక రవాణా చేసుకునేందుకు 123 (ఆరు టైర్లు, 10 టైర్లు) వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని... రవాణా చార్జీల భారాన్ని నెగోషియేట్ చేసి తగ్గించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రవాణా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉచిత ఇసుక సరఫరా సంబందిత అంశాలకు సంబంధించి. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెం. 08514 242011 నెంబర్ కు కాల్ చేసి సమాచారాన్ని స్వీకరించవచ్చన్నారు.అలాగే dmgonandyalsandcomplaints@gmail.com ఈమెయిల్ కూడా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొలిమిగుండ్ల, బేతంచర్ల, డోన్ చెక్ పోస్ట్ లతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చాగలమర్రి, బ్రాహ్మణ కొట్కూరులలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని అక్రమ ఇసుక రవాణాపై 24 గంటల పాటు నిరంతరాయంగా ప్రత్యేక నిఘా ఉంచి నియంత్రణలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కొక్క నిఘా బృందంలో 13 మంది అధికారులు పనిచేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానంపై కమిటీ సభ్యులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయడంతో పాటు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కూడా స్టాక్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్టాక్ పాయింట్లు వద్ద వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్లతో వెళ్లి ఇసుక త్రవ్వటానికి, లోడింగ్ కు ప్రతి మెట్రిక్ టన్నుకు రు. 335/- ప్రకారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి వినియోగదారునికి 20 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక తీసుకోవచ్చన్నారు. డిజిఎం పోర్టల్ లో లాగిన్ అయితే స్టాక్ పాయింట్ లలో ఉన్న ఇసుక నిలువల వివరాలు తెలుస్తాయన్నారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ చాగలమర్రి బ్రాహ్మణ కొట్టుకూరు కొలిమిగుండ్లలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల వద్ద నుండి ఫీడ్ వ్యాకులు తీసుకోవాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రవాణాకు సంబంధించి అధిక సంఖ్యలో వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించాలని రవాణా అధికారులను సూచించారు. ప్రభుత్వం నిర్ధారించిన రేటుకు మించి రవాణా చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ మనోహర్ డిపిఓ మందుల వాణి గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీలు..

### తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ..



వెల్దుర్తి ఆగస్టు 24 (అఖండ భూమి) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు శనివారం తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను వంటగదిని స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అందుతున్న మెనూ, వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నంత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. తాసిల్దార్ వెంట ఆర్ఐ మస్తానయ్య, హెచ్ డబ్ల్యు ఓ ఉస్మాన్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అస్వస్థత.

(అఖండ భూమి) : కాఫీ పొడిలో నిమ్మకాయ కలిపిన మిశ్రమాన్ని తాగిన 20 మంది విద్యార్థులకు అస్వస్థత. బాపట్లలో ఓ పాఠశాలలో ఆరో తరగతి చదివే విద్యార్థిని తోటి విద్యార్థులకు కాఫీ పొడిలో నిమ్మకాయ కలిపి ఇచ్చింది. దీంతో ఆ మిశ్రమం తాగిన 20 మంది విద్యార్థులు అస్వస్థకు గురై బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. జిల్లా డిప్యూటీ కలెక్టర్ విద్యార్థులను పరామర్శించారు.

## హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోంది.

**-కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



(అఖండ భూమి) : గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోంది. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చార?. అక్రమ నిర్మాణాలకు రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయం ఎలా కల్పించారు.? గతంలో అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై సమగ్ర చర్చ జరగాలి. ఏ చర్యలైనా, చట్టమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి.

## ఈనెల 26వ తేదీన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, ఆగస్టుహొ24 (అఖండ భూమి) : ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 25 నుండి జాతీయ నేత్రదాన వారోత్సవాలు..




నంద్యాల ఆగస్టు 24 (అఖండ భూమి) : ఈనెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ డాక్టర్ ఆర్ వెంకటరమణ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీ చేయడం జరిగింది. ర్యాలీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి పట్టణమునందు గల తిక్కేవరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా వర్కర్లు ద్వారా జాతీయ అందత్వ నివారణ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ మాధవి లత వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిరుద్యోగ పేద యువతకు చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకోండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా





కర్నూలు, ఆగస్టు 24 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిరుద్యోగ పేద యువతకు చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పండిస్తున్న టమోటా, ఉల్లి తదితర ఉత్పత్తుల మార్కెటింగ్, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలన్నారు.. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా యూనిట్ల స్థాపనకు రూ.10 లక్షల రుణం మంజూరు లో రూ. 3.50 లక్షల సబ్సిడీ ఉందన్నారు.. ఇలాంటి పథకాలను యువత వినియోగించుకునేలా అధికారులు తగిన సహకారం అందజేయాలన్నారు...ఈ పథకం ద్వారా ఆదోని,పత్తికొండ తదితర ప్రాంతాల్లో చిన్న చిన్న టమోటా,ఉల్లి స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు....టమోటాను ఒక వారం రోజులు నిల్వ చేయగలిగితే, ఇక్కడి నుండి హైదరాబాద్ కు పంపిస్తే, రైతులకు లాభం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. ఈ దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. 20 రోజుల్లోపు ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికతో తన వద్దకు రావాలని కలెక్టర్ మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, డిఆర్డిఏ, హార్టికల్చర్, ఫిషరీస్ అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా యూనిట్ల స్థాపనకు యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చేలా పథకం వివరాలతో పత్రికా ప్రకటన జారీ చేయాలని, అలాగే కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు..అలాగే ఈ పథకం కింద రుణాల మంజూరుకు బ్యాంకులు తిరస్కరించిన దరఖాస్తులపై సమీక్ష చేయడానికి సంబంధిత శాఖల అధికారులు మరియు బ్యాంకర్లతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. PMEGP bþsÁ¼ýÙ ýË LDM కు యాక్సెస్ ఉండేలా మార్పు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు..ఏపీఐఐసీ సమస్యలకు సంబంధించి జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకుని పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కు సూచించారు...జిల్లాలో గుర్తించిన పరిశ్రమల్లో మరోసారి భద్రతను పరిశీలించి తనకు నివేదిక సమర్పించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. **పారిశ్రామిక ప్రోత్సాహకాలు రూ.4.11 కోట్లకు ఆమోదం**

పారిశ్రామిక ప్రోత్సాహకాలకు సంబంధించిన 53 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.4,11,87,512/-లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ క్రింద 34 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.3,64,61,414/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్మెంట్ క్రింద 12 దరఖాస్తులకు సంబంధించి రూ.17,34,513/-, వడ్డీ రాయితీ రీయింబర్స్మెంట్ క్రింద 07 దరఖాస్తులకు సంబంధించి రూ.29,91,585/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. జనరల్ క్రింద 16 , ఎస్సీ క్రింద 30, ఎస్టీ క్రింద 4, ఓబీసీ క్రింద 3, మొత్తంగా 53 క్లెయిమ్స్ కు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, పరిశ్రమ శాఖ జిఎం మారుతీ ప్రసాద్, ఎపిఐఐసి జిఎం సోమశేఖర్ రెడ్డి, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ. నారాయణరెడ్డి, కాలుష్య నియంత్రణ అధికారి ముని ప్రసాద్, ఎల్డిఎం రామచంద్రరావు, మత్స్యశాఖ అధికారి శ్యామల, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రేవళ్ల పాఠశాలకు స్థలం కేటాయించాలి



## తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ "జనుమూరి వెంకటలక్ష్మి"

కొయ్యూరు **(అఖండ భూమి)**
రేవళ్ళ గ్రామంలో పాఠశాల భవనానికి స్థలం కేటాయించాలని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సీతారాంకు వినతి పత్రం అందివ్వడం జరిగిందని సర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రేవళ్ల గ్రామంలో పాత భవనంలోనే విద్యార్థులకు పాఠాలు నేర్పుతున్నారని కావున పాఠశాల నూతన భవనానికి సరిపడిన స్థల సేకరణ చేయాలని తాసిల్దార్ కు తెలియజేసినట్లు సర్పంచ్ వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీను బాబు, తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు బేతల అప్పారావు మట్టపర్తి అప్పలరాజు చవ్వకుల స్వామి లోత రమణ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స నుండి కోలుకునలేక వడ్డెమను సుధాకర్ మృతి...

ఓర్వకల్ రూరల్ **(అఖండ భూమి)**



20 వ తేదీ పారుమంచాల గ్రామము, జూపాడు బంగ్లా మండలము, నంద్యాల జిల్లా కు చెందిన వడ్డెమాను సుధాకర్ నాయుడు, వయస్సు 50 సంవత్సరములు, తండ్రి వడ్డెమాను నాగన్న అను వ్యక్తి, తన భార్య పుట్టినిల్లు అయిన కేతవరం గ్రామము, ఓర్వకల్లు మండలము కు వచ్చి అక్కడి నుండి తన చెల్లెలు తో రాఖీ కట్టించుకోవడానికి అని హుస్సేనాపురం గ్రామానికి బయలుదేరినాడు. అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయములో ఓర్వకల్లు గ్రామము మరియు మండలము దగ్గర గల ఫ్లైఓవర్ బ్రిడ్జి పై, ఒక గుర్తు తెలియని వాహనము ఢీ కొట్టి, రక్త గాయములతో పడి ఉండగా, చికిత్స నిమిత్తము కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా, చికిత్స నుండి కోలుకునలేక 23:08:2024 వ తేదీ ఉదయము 08:28 గంటలకు మరణించినాడు ని మృతుని భార్య అయిన బోయ యల్లావతి ఇచ్చిన్న ఈ దినము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. మృతుడికి ఇద్దరు కూతురులు సంతానము. ఎస్సై ఓర్వకల్లు పోలీసుస్టేషన్...

# ఆశ్రమాలలోవిద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

**కొమ్మిక ఆశ్రమ పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్**

**ఐటిడిఏ పిఓ "వి .అభిషేక్ "ఆదేశం**

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**





గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ స్పష్టం చేశారు. మండలంలో శనివారం ఐ టి డి ఏ. పి ఓ అభిషేక్ సుడిగాలి పర్యటన చేశారు. కొమ్మిక, రావణా పల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాలను తనిఖీ చేశారు. కొమ్మిక ఆశ్రమం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం, తెలుగు పాఠ్యాంశాలను బోధించారు. సాంఘిక శాస్త్రంలో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్ సింహాచలానికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఏ టి డబ్ల్యూఓ క్రాంతి కుమార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం రావణా పల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంతకుముందు కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. మలేరియా మరణాలు జరగకుండా తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం బాలారం లో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవనాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ కు కాసులు- అధికారులకు పీసీలు?

**రోడ్ల మరమ్మత్తులు వల్ల జరిగేదిదేగా!**

**సోంపురం- ఎస్ కోటరోడ్డులో అదే పనిగా మరమ్మత్తులు**

**ఆక్షేపిస్తున్న నిరంతర ప్రయాణికులు**



వేపాడ **(అఖండ భూమి)**
రోడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించే అధికారుల్లో లోపిస్తున్న చిత్తశుద్ధి కారణంగా అనతి కాలంలోనే వేసిన రోడ్లు తరచూ మరమ్మత్తులకు గురవుతున్నాయి. దాంతో అధికారులకు పీసీలు అందుతున్నాయి లేదో తెలియదు గానీ కాంట్రాక్టర్ కు మాత్రం కాసులు కురిపిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రోడ్లకు మరమ్మత్తులు చేపట్టినపుడు అదికారులు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తే పదే పదే మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం లేదు. ప్రజాధనం కూడా వృధా అవదు. ఈమాత్రం చిన్న లాజిక్ అటు అధికారులకు ఇటు కాంట్రాక్టర్ లకు తెలిసినా కాసుల కక్కుర్తితో కళ్ళు మూసుకుని ప్రజాధనాన్ని దోచుకుంటున్నారనడంలో సందేహం లేదు. అందుకు ఉదాహరణగా మండలంలోని సోంపురం జంక్షన్ నుంచి ఎస్ కోట వరకూ వెళ్లే రోడ్డును పేర్కొనవచ్చు. పూర్వం వేసిన సిమెంట్ రోడ్డు అభివృద్ధిలో భాగంగా తారు రోడ్డు వేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఆ తారు రోడ్డు తరచూ మరమ్మత్తులకు గురికావడం దానిని కాంట్రాక్టర్ మరమ్మత్తులు చేపట్టడం తరచూ మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఇక్కడ లాజిక్ ఏమిటంటే రోడ్డు వేసే కాంట్రాక్టర్ పర్యవేక్షించే అదికారులు తోడు దొంగలు కావడం వల్ల ఏడాదిలో అనేక సార్లు రోడ్డు పాడవడం మరమ్మత్తులు చేపట్టడం షరా మామూలుగా మారింది. తారు రోడ్డు క్రింద భాగంలో గల సీసీ రోడ్డును బాగా రఫ్ చేసి పైన తారు రోడ్డు వేస్తే కొంతకాలం రోడ్డు మనుగడ సాగించే అవకాశం ఉంటుంది. కానీ తోడు దొంగలు తమ చేతి వాటాన్ని చూపెడుతుందడం తో భారీ వాహనాలు తిరగడం తరచూ రోడ్డు మరమ్మత్తులకు గురికావడం పరిపాటిగా మారింది. దాంతో మండలంలోని బొద్దాం - ఎస్ కోట దరి కొత్తూరు గ్రామాల మధ్య ఇటీవలే మరమ్మత్తులు చేపట్టగా కాంట్రాక్టర్ చేతి వాటం అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక చోట్ల చేపట్టిన మరమ్మత్తులు మళ్ళీ యధాస్థితికి చేరుకోవడం సిగ్గుచేటని చెప్పుకోవచ్చు

# విభిన్న ప్రతిభావంతుడికి

**మూడు చక్రాల స్కూటీ వితరణ**

**ఐటీడీఏ పీవో "వి అభిషేక్"**



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
కొయ్యూరుమండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన వనగల వెంకటేశ్వర్లు అనే విభిన్న ప్రతిభావంతుడు మూడు చక్రాలు స్కూటీ మంజూరు చేయాలని మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దరఖాస్తులను సమర్పించారు. ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఎసానుకూలంగా స్పందించి వెంకటేశ్వర్లు కు రు.1లక్ష 13 వేల విలువైన టీవీఎస్ స్కూటీని శనివారం కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. దీంతో లబ్ధిదారుడు వెంకటేశ్వర్లు సంతోషంతో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి వి అభిషేక్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# కొబ్బరి రైతుల యొక్క సభను జయప్రదం చేయండి.

అమలాపురం **(అఖండ భూమి)**
అమలాపురం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమా వేశంలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కుమారస్వామి ఆధ్వ ర్యంలో అమలాపురం కిమ్స్ కాలేజీ గ్రౌండ్ నందు కొబ్బరి రైతులు యొక్క సభను జయప్రదం చేయవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా రాష్ట్రం లోని కేంద్రంలోని ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు 28వ తారీకు న కిమ్స్ గ్రౌండ్లో అతి భారీ సభ నిర్వహిస్తున్నట్లు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కింజార పు అచ్చం నాయుడు,వాసం శెట్టి సుభాష్,గంటి హరీష్ మాధుర్ అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథులు గా హాజరవుతున్న తరుణంలో కొబ్బరి రైతు యొక్క ఆవేదన ను చెప్పుకోవడానికి ఒక వేదికగా ఏర్పాటు చేయడానికి సహకరిస్తున్న రైతులకు రాష్ట్ర కేంద్ర రైతులకు కొబ్బరి యొక్క దిగుబడి రాబడులను వాటిపై లాభాలను నష్టాలను వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని కుమారస్వామి తెలిపారు. చేకూరి సూర్యనారాయణ రాజు,ఉప్పుగంటి భాస్కర రావు,బొక్కాఆదినారాయణ, యాళ్ల వెంకటానందం,అడ్డాల గోపాల్ కృష్ణ, మహిళా నాయకురాలు మాకిరెడ్డి పూర్ణిమ, తిక్కిరెడ్డి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# కౌముది పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.



**అలరించిన చిన్నారుల సత్యభామ,శ్రీకృష్ణ,గోపికల వేషధారణలు.**



వేపాడ,**(అఖండ భూమి)**
నియోజకవర్గ కేంద్రంలోని శృంగవరపుకోట పట్టణంలో గల మొహంతీస్ కౌముది గ్లోబల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శాంతి మహంతి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులు శ్రీకృష్ణ,సత్యబామ,గోపికల వేషధారణలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి మాట్లాడుతూ శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమి రోజు కంసుడి చెరసాలలో దేవకీ,వాసుదేవులకు ఎనిమిదో సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడని,కృష్ణుని పుట్టినరోజు సందర్భంగా కృష్ణాష్టమి జరుపుకుంటామని పిల్లలకు చక్కని వివరణ ఇచ్చారు. చివరగా ఎత్తుగా ఉట్లుకట్టగా చిన్ని కృష్ణ వేషధారణలోని విద్యార్థులు ఉట్టుకొట్టే కార్యక్రమంలో అందరూ సంతోషంగా పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేశారు. హా

# ఏ ఎల్ పురం లో వీధి కుక్కలు పట్టివేత

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, ఏ.యల్.పురం మేజర్ పంచాయతీలో వీధి కుక్కలను పట్టుకొని వాక్సినేషన్ చేయించి సుదూర ప్రాంతాలకి తరలించే కార్యక్రమం చేపట్టటం జరిగిందని గ్రామ సర్పంచ్ లోచల సుజాత, కార్యదర్శి వై. శ్రీనివాస రావు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి కుక్కలు వలన ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే అనేక ప్రాంతలలో చిన్నపిల్లలను కుక్కలు చంపివేయటం చూస్తున్నామని మరియు ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గ్రామముంతా చాటింపు వేయించి వెంటనే తగు చర్యలు తీసుకోవడం ప్రారంభించమని కావున దీనికి ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరేరు. ఈ కార్యక్రమంలో. పారిశుద్ధ్య కార్మికులు. పంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు. పాల్గొన్నారు.

# పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ గౌడ్ ను కలిసిన తుగ్గలి టిడిపి నాయకులు.

తుగ్గలి **(అఖండ భూమి)**



తుగ్గలి మండల టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు అలాగే టిడిపి నాయకులు నూతనంగా భాద్యతలు చేపట్టినటువంటి పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ గౌడ్ ను కలిసి పూలు మాలలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తగా వచ్చినటువంటి సీఐను మర్యాదపూర్వకంగా కలిశామని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత గ్రామాలను ఆదుకుంటాం

## ఐటీడీఏ పీవో వి అభిషేక్

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



కొయ్యూరు మండలంలో కిడ్నీ ప్రభావిత గ్రామాలైన బాలారం కొమ్మిక కిడ్నీ బాధిత గ్రామాలను ఆదుకోవాలని గత నెలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఐటీడీఏ పీవో అభిషేక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు ఫిర్యాదు చేయడంతో శనివారం ఆ గ్రామాల్లో ఐటీడీఏ పీవో అభిషేక్ పర్యటించారని సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలారం కొమ్మిక గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఐ టి డి ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ తెలిపారని అర్జున్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు

# గ్రామాలే ఈ దేశానికి పట్టుగొమ్మలు

**జాతి పిత శ్రీ మహాత్మ గాంధీ అన్నారు**

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తమ పాలన లో చూపిస్తున్నారు.**

**జనసేన పార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇంచార్జ్**

**డా, వంపూరు గంగులయ్య**




కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
దేశంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకే రోజు 13,326 పంచాయితీలకు ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించడం రైతుల సేద్యం తో జాతీయ ఉపాధి హామీ పథకం అనుసందానించడం గొప్ప సాహసమే అవుతుందని జనసేన పార్టీ పాడేరు అరకు పార్లమెంటు ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజీలేని ఆలోచన విధానంతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దూసుకుపోతున్నారని అన్నారు .గ్రామీణాభివృద్ధి,పంచాయితీలకు స్థిరాస్తి సంపద పెంపు పై ఇంతవరకు ఏ ప్రభుత్వం అలొసించిన దాఖలాలు లేవని చరిత్రలో ఇదే మొట్టమొదటి సారి ఇటువంటి విషయాలు గిరిజన ప్రజలు బలంగా విశ్వసించాల్సినవి అలాగే ఇంతకు ముందు ప్రభుత్వ హయంలో గ్రామ సర్పంచ్ లు గ్రామాలలో తలెత్తుకోలేని దుస్థితి వారి అధికారాలు,పంచాయితీ నిధులు మళ్లింపు వంటి అనేక అక్రమాలు చేసిందన్నారు. ఈ విషయం వైసీపీ నాయకులతో సహా అందరికీ తెలిసిందే అయితే గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో కొన్ని చోట్ల సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా చూశాం అని. ఇటువంటి విషయాలు గమనించిన సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులకు సిసలైన రాజకీయాలపై ఇప్పటికైనా గుర్తించాలని ఈ సందర్భంగా కోరుతున్నా మని అన్నారు. గిరిజన ప్రాంతంలో కూడా అనేక పంచాయితులలో స్థానిక జనసేన పార్టీ నాయకులు గ్రామ సభలలో పాల్గొన్నారని. అనేక విషయాలు గ్రామసభలో చర్చకొచ్చినవిషయం ప్రజలకు తెలుసు ఇకపై ఉపాధి హామీ పథకం నిధులు మళ్లింపు వంటి అంశాలపై జనసేన పార్టీ నాయకులు స్వచ్ఛందంగా సోషల్ ఆడిట్ కూడా చేస్తారని అన్నారు వీటిలో. వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తారని ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం పై పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారు. డిప్యూటీ సిఎం ఆ శాఖలో అవకతవకలేమైన జరిగితే అటువంటి విషయాలపై కూలంకషంగా పార్టీకి, ఉప ముఖ్య మంత్రికి కొన్ని గంటల్లోనే తెలియజేస్తా రన్నారు. అటువంటి అంశాలు వన్ వే ట్రాక్ సోషల్ మీడియా విధానంతో సమన్వయం చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటారు.గిరిజన గ్రామాల అభివృద్ధిపై దృష్టి వున్న నాయకులెవరూ అయిన కూడా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గ్రామీణాభివృద్ధి శాఖ,పంచాయితీ రాజ్ శాఖ ఎందుకు ప్రత్యేకంగా తీసుకున్నారో ఇప్పటికే అర్ధమయ్యి వుంటుందని ఆశిస్తున్నాంఅని స్పష్టం చేశారు

# అక్రమ నిర్మాణాల నివాసాల కారణంగా... రోడ్డు ప్రమాదాలు

## అధికారులు పట్టించుకోవాలని.. స్థానిక ప్రజల విన్నపం



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**
ఏళ్ల తరబడి కళ్ళేదిటే అక్రమ నిర్మాణాల కారణంగా రోడ్డు సమస్య కనిపిస్తున్నప్పటికీ... ఈ రోడ్డు మార్గం గుండానే అధికారులు సైతం ప్రయాణాలు చేసేవారిగా కనిపిస్తున్నప్పటికీ ఇక్కడి రోడ్డు మార్గంలో కనిపించే సమస్యలు మాత్రం పట్టించుకోకపోవడంపై ఇక్కడి స్థానికంగా ఉండే ప్రజలంతా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నర్సీపట్నం నుండి గురందరపాలెం గ్రామం పోవు రోడ్డు మార్గం నర్సీపట్నంలో ఇక్కడి ఎస్సీ కాలనీలో మీదుగా వెళ్లాల్సి ఉంది. అయితే ఇక్కడ గల రోడ్డు మార్గం రోడ్డుకు ఇరువైపులా సరిపడా రోడ్డుకు సంబంధించిన రోడ్డు స్థలం లేకపోవడంతో ఇక్కడి స్థానికంగా ఉండే ప్రజలకే గానీ ప్రయాణాలు చేసే వరకే గాని సమస్యలు తలెత్తుతూనే ఉంటున్నాయంటున్నారు. ఇందుకు కారణాలుగా ఇక్కడ నివాసాలుగా కనిపించే అవి షాపుల రూపంగా అయినా ఇళ్ల రూపంలో అయినా ప్రధాన కారణాలని చెబుతున్నారు. ఇక్కడి రోడ్డు మార్గం వీధి నందు ఎక్కడైనా కాస్తంత ఖాళీ స్థలం దొరికితే చాలు ఏ ఒక్క షాపులు నిర్మాణాలు చేసుకోవడం వంటివి కనిపించడమే కారణాలని తెలియజేస్తున్నారు. షాపుల నిర్మాణాలు చేసుకుంటున్నారు ఇది ప్రభుత్వ రోడ్డు స్థలం కదా అని భయం బేకాతలు లేకుండా వ్యవహరిస్తున్నారు. అడిగే వారు ఎవరూ లేకపోవడంతో ఒకరిని చూసి మరొకరు ఇదే తంతుగా ఏ ఒక్క నిర్మాణాలు చేసుకునేలాంటి వారిలా కనిపిస్తూ వాళ్ళ వాళ్ళ లాభార్జననే చూసుకుంటున్నారే తప్ప రోడ్డుకు ఉండే ఇరువైపులా రోడ్డు స్థలం అక్రమ నిర్మాణ షాపులుగా కనిపిస్తే ఎలాంటి భయం లేకుండా కనిపిస్తున్నారు. ఫలితంగా రోడ్డు మార్గం కు ఉండాల్సిన అసలు ప్రభుత్వ స్థలం కాస్త వ్యాపారాల రూపంలో ఆక్రమణకు గురవుతూ ఉండటంతో రోడ్డు మార్గం కాస్త ఇరుగు రోడ్డుగా మారి ప్రయాణాలు చేసేందుకు సౌకర్యవంతమైన స్థలం లేకపోవడంతో వీధి రోడ్లను తలపించే తీరులో ఇరుకురోడ్డులా మారి దర్శనమిస్తున్నందున ఇక్కడి రోడ్డు మార్గంలో ప్రయాణాలు చేసేవారికి ఇబ్బందులు, అప్పుడప్పుడు జరిగే ప్రమాదాలు తప్పడం లేదని తెలుపుతున్నారు. అంతేకాకుండా ఇక్కడికల వీధి రోడ్డు మార్గంలో కొందరు కొందరు ఇళ్ల యజమానులు సైతం తాము ఉండే ఇంటిస్థలం పరిధి దాటి మున్సిపల్ కాలువలపై సైతం గల నిర్మాణాలను చేసుకునేవారుగా కనిపించడమే కాక రోడ్డుకి ఇరువైపులా ఉండే రోడ్డు స్థలం వరకు కూడా వచ్చేలా ఇళ్ల నిర్మాణాలు చేసుకునే వారిగా కనిపిస్తూ యదేచ్చగానేజీవించేస్తున్నారు. ప్రధానంగా ఇక్కడ కనిపించే ఈ సమస్యల కారణంగా ఇక్కడ రోడ్డు మార్గంలో ప్రయాణాలు చేసేటప్పుడు అగచాట్లు తప్పడం లేదన్నారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా స్థలం ఏదో ఒక నిర్మాణంగా ఆక్రమనులుగా కనిపిస్తున్నందున అగ చాట్లు తప్పడం లేదు అంటున్నారు. ఎదురెదురు వాహనాలు వచ్చేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమ నిర్మాణాలతో కనిపించే ఇల్లు, షాపులు వంటివి అడ్డంగా ఉంటున్నాయంటున్నారు. కావున ఇక్కడి రోడ్డు మార్గంగా ప్రజలంతా అనునిత్యం ఎదుర్కొంటున్న రోడ్డు మార్గం సమస్యల పట్ల అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉందంటున్నారు. అలాగే అక్రమ నిర్మాణాలుగా కనిపించే వాటిపై సరైన చర్యలు తీసుకొని రోడ్డుకు ఉండాల్సిన అసలైన రోడ్డు స్థలాన్ని రోడ్డు మార్గం ప్రయాణాలకు ఉండేలా చూడాలని సర్వత్ర ప్రజలు కోరుతున్నారు. ఇలాగైతే ఇక్కడ రోడ్డు మార్గంలో కనిపించే ఇబ్బందులు కలిగే ప్రమాదాలను నివారించవచ్చు అరికట్టవచ్చు అని ప్రజలంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మద్దిలేటి క్షేత్రానికి 5లక్షల ముప్పై ఏడు వేల రూపాయలు ఆదాయం

నంద్యాల జిల్లా బేతంచెర్ల **(అఖండ భూమి)**
నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామసూరాల వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు శనివారం భక్తులతో సందడి చేసింది. శ్రావణమాసం సందర్భంగా వందలాదిమంది భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా భక్తులు ముందుగా గండు దీపాలు చెల్లించి, అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక దర్శనాల ద్వారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల ప్రత్యేక దర్శనాల ద్వారా, లడ్డు కౌంటర్, కేశఖండన, రూముల అద్దెల ద్వారా, భక్తుల విరాళాలు తదితర వాటి నుండి ఈ శనివారం ఐదు లక్షల, 37వేల, 944 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎం రామాంజనేయులు తెలిపారు.



ఎండితో తయారుచేసిన స్వామివారి ముఖాలం బహుకరణ....
నంద్యాల జిల్లా నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన పట్నం శెట్టి కుమారుడు పట్నంశెట్టి వెంకటసుబ్బయ్య కేజీ వెండితో స్వామివారి ముఖాలను తయారు చేయించి శనివారం ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు అందజేశారు.

స్వామివారికి వెండి గదా బహుకరణ...
అనంతపురం జిల్లా, తాడిపత్రి పట్టణానికి చెందిన వంకధారా చిన్న మద్దిలేటి అయ్యా 579 గ్రాముల వెండి గదను శనివారం తన కుటుంబంతో కలిసి ఆలయ ఉప కమిషనర్ ఎం రామాంజనేయులు అందజేశారు.



ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ఉప కమిషనర్ ఆలయ మర్యాదల ప్రకారం సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ రామాంజనేయులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి వసతి, మహిళలకు ప్రత్యేక స్నానపు ఏర్పాట్లు, భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం కల్పించామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా.

తాళ్లరేవు**(అఖండ భూమి)**
కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం డ్వాక్రా మహిళలకు అందవలసిన నిధులను స్వాహా చేసిన డ్వాక్రా యానిమేటర్ విచారణ కోసం వచ్చిన అధికారులు ఆశ్చర్యపోయే నిజాలు తెలియడంతో కంగుతిన్నారు.డ్వాక్రా మహిళలు లచ్చపాలెం గ్రామంలో మూడు గ్రూపులు ఉన్నాయి ఆ గ్రూపులలో జరిగిన అవినీతిపై విచారణకు వచ్చిన అధికారులు మండల ప్రాజెక్టు మేనేజర్ మేనేజర్ రెడ్డి సన్యాసిరావు కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ రఘురాం అవినీతి బాగోతంపై విచారణ జరిపారు.ఆ విచారణలో కొన్ని లక్షల అవినీతి జరిగిందని ఆశ్చర్యపోయిన అధికారులు దీనిపై డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలని డ్వాక్రా మహిళలు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ యానిమేటర్ కె.భానుకుమారి వద్దకు నగదు కోసం వెళ్ళినప్పుడు ఆవిడ ఏమాత్రం సమాధానం చెప్పేది కాదని,గట్టిగా అడిగినట్లయితే ఆమె కోప్పడేదని నగదు వ్యవహారాలను మీకెందుకని సమాధానం చెప్పేదని డ్వాక్రాకు సంబంధించి ఇప్పటివరకు మా వివరాలు మాకు తెలియాలని కోరినట్లయితే వాటి గురించి ఏమాత్రం పట్టించుకోకుండా మా మీద తిరిగి కేకలు వేసేదని ఇంకా ఎక్కువ మాట్లాడినట్లయితే మీ పైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని బెదిరించేదని మూడు గ్రూపుల డ్వాక్రా మహిళలు ఈ సందర్భంగా తెలిపారు.విచారణకు వచ్చిన అధికారులతో మూడు గ్రూపుల డ్వాక్రా మహిళలు విచారణ వచ్చిన అధికారులతో ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని మా సొమ్మును మాకు ఇప్పించవలెనని మండల ప్రాజెక్టు మేనేజర్ మేనేజర్ రెడ్డి సన్యాసిరావు,కమ్యూనిటీ కోఆర్డినేటర్ రఘురాం ను కోరారు. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేశామని ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకుని డ్వాక్రా మహిళలకు జరిగిన అన్యాయం పై నగదు వ్యవహారం లో లక్షల నష్టపోయిన మహిళలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.



# పవన్ కళ్యాణ్ పుట్టిన రోజుకు

## భారీగా ఏర్పాట్లు.. జనసేన నాయకులు..

అమలాపురం **(అఖండ భూమి)**
సెప్టెంబర్ 2 న జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సంధర్భంగా చేపట్టబోయే వివిధ కార్యక్రమాలపై పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యం లో అమలాపురం హొటల్ శుభగ్రహాలో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరైన నియోజ కవర్గ నాయకులు వీర మహిళ లు జనసైనికులు



# శాంతినికేతన్ స్కూల్ లో అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..



ఐ. పోలవరం **(అఖండ భూమి)**
ఐ. పోలవరం మండలం మురమళ్ళ శాంతినికేతన్ స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగవైభంగా జరిగాయి. బాల బాలికలు శ్రీకృష్ణుని, రాధా వేషధారణలో స్కూల్ ఆవరణంలో సందడి చేశారు. మొట్టమొదటిగా శ్రీకృష్ణుని ప్రతిమకి పూజ చేసి రకరకాల పళ్ళు, అటుకులు, బెల్లం, నైవేద్యం పెట్టి పిల్లలకు పంచిపెట్టారు. భగవద్గీతను విద్యార్థులు వివిధ అధ్యాయాలు పటించారు. బాలురు చేత ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోకవరపు వెంకట్రాజు, కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో... టిడ్కోరోడ్లు

అమలాపురం **(అఖండ భూమి)**
అమలాపురం పురపాలక సంగం పరిధిలో పట్టణ వాసుల కు అల్లవరం మండలం బోడసకుర్రు -దేవర్లంకలో టిడ్కో సంస్థ ద్వారా భవనాలునిర్మించి లబ్ది దారులకు అందచేశారు. సుమారు 500కుటుంబాలకు పైగా నివాసం వుంటున్నారు. శనివారం కురిసిన భారీ వర్షాల కు రోడ్లు మొత్తం జలమయ్యా యి. డ్రైనేజీ సదుపాయం లేక, ఇంట్లో వాడకం నీరు, వర్షం నీరు కలిసి బురదగా మారింది.ఇంటి ముందు నీరు ఎక్కువ ఉండడం తో ప్రజలు బయటకు వచ్చే అవకాశం లేక ఇబ్బందులకు గురి అయ్యారు.దీనిపై అధికా రులు వెంటనే స్పందించి,డ్రైనే జీ నిర్మాణానికి చర్యలుతీసుకో వాలి అక్కడ నివాసులు కోరుచున్నారు.



# యానం డ్రీమ్స్ స్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు.

యానం(**అఖండ భూమి**)

యానం డ్రీమ్స్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని-విద్యార్థులు రాధ-కృష్ణ వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డ్రీం-స్కూల్ చైర్మన్ శేరు వెంకటరమణ మాట్లాడుతూ





కృష్ణ జన్మాష్టమి లోతైన ఆధ్యాత్మిక మరియు తాత్విక ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని ఇది భక్తులకు ధర్మాన్ని అనుసరించడం నిస్వార్థ సేవ ప్రాముఖ్యత చెడుపై మంచి యొక్క అంతిమ విజయం వంటి ముఖ్యమైన జీవిత పాఠాలను బోధిస్తుందని విష్ణువు దశావతారాలలో ఎనిమిదవది మరియు ఇరవై నాలుగు అవతారాలలో ఇరవై రెండవది అయిన శ్రీకృష్ణుని జన్మను జరుపుకోవడానికి జరుపుకునే శ్రీకృష్ణ జన్మాష్టమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని-
ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, , మేనేజర్ శేరు వర్మ , ప్రిన్సిపాల్ జెస్సిని మాథ్యూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం

## సార్డ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ ఆర్ సునీల్ కుమార్ ఆదేశాలు

యర్రగొండపాలెం(**అఖండ భూమి**)



సార్డ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ ఆర్ సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు కొలుకుల,చిన్న కొలుకుల, చెన్నరాయునివల్లి, అంకమ్మగూడెం,గంగుపల్లి, గుర్రపుశాల, వెంకటాద్రిపాలెం తదితర గ్రామాల్లోని పేదలకు జామ, దానిమ్మ,కానుగ,మూలగ, నిమ్మ, చింత,టేకు,నేరెడు తదితర రకాల ఐదు వేల మొక్కలను పంపిణీ చేశారు.అలాగే గర్భవతులు,బాలింతలను దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇంటి దగ్గర స్థలం ఏర్పాటు చేసుకొని ఎనిమిది రకాల కూరగాయల విత్తనాలు వేసుకొని పండించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సార్డ్ బాల ప్రకాశం సిబ్బంది మహాలక్ష్మి,రామలక్ష్మి శశి మోహన్,సుప్రియ, గురవయ్య, ధర్మా నాయక్, సుధాకర్, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు నిర్వహణ....

ఎస్ రాయవరం (**అఖండ భూమి**)



పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోవైద్యధికారి డాక్టర్ రామ్ నాయక్ మీడియా తో మాట్లాడుతూ నెలలో రెండుసార్లు ఈ ఫ్యామిలీ పిజిషన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ను పెట్టడం జరుగుతుంది అనీ ఈ కార్యక్రమంలో రోగులకు 14 రకాల పరీక్షలు, మరియు 104 రకాల మందులు ఉచితంగా ఇవ్వబడతాయని. అలాగే షుగర్, బీపీ, థైరాయిడ్, ఫిట్స్, కిడ్నీ సమస్య లు, గుండె జబ్బులు, స్కిన్ ఎలర్జీ సమస్యలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్నటువంటి రోగులకు మందులు ఇవ్వబడును, అత్యవసర కేసులు చూసిన తర్వాత వారికి ఏదైనా అవసరం అయితే అనకాపల్లి ఎన్టీఆర్ వంద పడకల ఆసుపత్రికి లేదా కేజీహెచ్ విశాఖపట్నం హాస్పిటల్ కి కూడా రిఫర్ చేయడం జరుగుతుందిఅనీ. అలాగే గర్భిణి స్త్రీలు కూడా క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత వారికి కావలసిన మందుల్ని పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని. బీపీ , షుగర, థైరాయిడ్ వంటి వ్యాధులకు నెలకు కావలసిన మందులు అన్నీ కూడా రోజులకు ఉచితంగా ఇవ్వబడునని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓ పి చూడటం తరువాత స్కూల్స్ మరియు అంగన్వాడి సెంటర్స్ ను తనిఖీలు నిర్వహించారు, స్కూల్స్ అంగన్వాడి పిల్లలందరినీ వైద్య అధికారి పరిశీలించిన తర్వాత పిల్లల్లో ఎవరికైనా రక్తహీనత ఉన్నది లేనిది చూస్తారు ఎవరికైనా రక్తహీనత ఉన్నట్లయితే వారికి కావలసిన మందులు ఎలా వాడాలి అనేది హైస్కూల్ హెచ్ఎం కి అలాగే అంగన్వాడి టీచర్లకి దిశ నిర్దేశ%శీ% చేస్తారు, అలాగే హై స్కూల్ లెవెల్ లో ఉన్నటువంటి కిషోర్ బాలికలకు కూడా వారికి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం కూడా జరుగుతుంది%ఖ% అని, మరియు తదాంతరం దీర్ఘకాలిక వ్యాధులతో వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి వారికి ధైర్యం ఇచ్చి సరైనటువంటి సలహాలు సూచనలు ఇచ్చి వారికి కావలసిన మందులు కూడా అందజేయడం జరుగుతుంది అని డాక్టర్ రామ్ నాయక్ పేర్కొన్నారు. ఈ
కార్యక్రమంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ పర్యవేక్షకులు షేక్ అమీర్ షాజిద్ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపించాలని ఆయన అన్నారు ,కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి-శ్రావణి, హెల్త్ సెక్రెటరీ-మని మాలతి, 104 పైలెట్ ప్రసాద్ , డీఈఓ కృష్ణ%శీ%నాయుడు, ఆశా కార్యకర్తలు జ్యోతి, వెంకటలక్ష్మి, పార్వతి, రాణి, పాల్గొన్నారు, వైద్యధికారి డాక్టర్ రామ్ నాయక్ మొత్తం ఓపి 55 మందికి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పౌరులు, పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సి.ఐ.టి.యూ ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడలోని గ్రీన్ పార్క్ సెల్డం వద్ద ధర్నా

యానాం(**అఖండ భూమి**)

యానం పారిశ్రామికప్రమాదాలకు భాద్యత ఎవరిది ? తనిఖిలపై నియంత్రణ విధించడమే కారణమని సిఐటియు విమర్శ.



అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ అనకాపల్లి సెజ్ లో ఎసెన్షియా ఫార్మా పరిశ్రమలో ప్రమాదానికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో యానాం పారిశ్రామిక వాడలోని గ్రిన్ పార్కు సెల్డం పరిశ్రమవద్ద ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షుడు జి.దర్గా ప్రసాద్ మాట్లడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి నష్టపరిహారం ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు.కార్మికుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏ ఒక్క యాజమాన్యంపై కూడా గత పదిఏళ్ల నుండి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టడంవల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రావనే తప్పుడు ధోరణితో అధికార పార్టీ పెద్దలు ఆలోచించడం మానుకోవాలన్నారు.కార్మికుల ప్రాణాలకు విలువ ఇచ్చి అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ లు నిర్వహించి కార్మికుల భద్రతపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల నిత్యకృత్యంగా మారాయని అందుకు నాణ్యతలేని యంత్ర పరికరాలు వాడడం,కోర్ యాక్టివిటీలో నైపుణ్యం లేని కాంట్రాక్టు కార్మికులతో తక్కువ వేతనాలతో పని చేయించడం,పరిశ్రమల్లో రక్షణ సౌకర్యాలపై ఖర్చుతగ్గిస్తున్న యజమాన్యాల లాభాపేక్షే కారణమని ఆరోపించారు.ఇటీవల కార్మిక హక్కులను కుదిస్తూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లు అమలులోకి వస్తే పారిశ్రామిక కార్మికులు బ్రతుకులు బానిసలుగా మరిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసవేతనాలను 15 ఏళ్ల నుండి అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం సవరించలేదని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలలో పని చేస్తున్న 50 లక్షల మంది కార్మికులు రక్షణ సదుపాయలకై కనీస వేతనాలకై ఐక్య పోరాటాలు చేయడం ద్వారానే హక్కులు సాధించుకోగలమని పిలుపునిచ్చారు.
యానం ఫార్మా ఇతర కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యానాం సిఐటి కన్వీనర్ కుంచె సత్యనారాయణ,ఇళ్ల శ్రీనివాసరావు,సబ్బతి రాంబాబు, దాసరి రాజు,కే దొరబాబు,ఎస్ జోగారావు,ఎస్ సోమరాజు,డి రాజు,కే నూకాంబ్రం,వాకపల్లి వెంకటేశ్వరరావు, దొమ్మేటి వెంకటేశ్వరరావు,వడ్డీ నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొలంగట్టులపై బహుళ పంటలు ఎంతో లాభాదాయకం

## జిల్లా రిసోర్స్ సెంటర్ వ్యవసాయ ఉపసంచాలకులు భారతి

వేపాడ (**అఖండ భూమి**)





దబ్బిరాజుపేట గ్రామంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, ఏపీ సిఎన్ఎఫ్ డిపార్ట్మెంట్ కన్వర్జేషన్ లో భాగంగా పొలంబడి జరుపుటకు గ్రామసభ శనివారం జిల్లా రిసోర్స్ సెంటర్ వ్యవసాయ ఉపసంచాలకులు భారతి సారధ్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొలంబడి 14 వారాలు నిర్వహించాలని అలాగే వివిధ రకాల సస్యరక్షణ చర్యలు గురించి వివరించి పంటలకు వచ్చే తెగుళ్లు గుర్తించి వాటికి నిర్వహణ చర్యలు ఏమి వాడాలో ఈ పొలంబడిలో తెలియజేసారు. ప్రతి రైతు రాజీ లేని సూత్రాలు అనగా వేసవి దుక్కులు,విత్తన శుద్ధి, నారు శుద్ధి, వరి నారు చిగుర్లు తుంచుట, కాలి బాటలు వేయించుట, వరి నాట్లు వరుసక్రమం లో వేయడం, బీజామృతం స్ప్రేయింగ్ మొదలైన పనులు చేయించాలన్నారు. ప్రతి ఒక్క రైతు కూడా ఏటీఎం మోడల్ లో కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతి, దుంప జాతి అన్ని రకాల పంటలను పొలంగట్టు మీద వేసి నిరంతరం ఆదాయం పొందాలన్నారు. అలాగే ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస డివిజన్ వ్యవసాయ అధికారి ఎల్. విజయ, మండల వ్యవసాయ అధికారి సిబి యశ్వంత్ రావు, ఏ ఈ ఓ రమేష్, అక్కునాయుడు, ఎంటిఎల్ వసంత, సబల ఎఫ్ఈఓ లక్ష్మీ నాయుడు, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది, విఏఏలు, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# దాన గుణం చాటుకున్న దాతలు. 80 మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ.

## దాతలను అభినందించిన ఎంఈఓ బాలభాస్కరరావు.

వేపాడ,(**అఖండ భూమి**)



మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన కొంతమంది దాతలు విద్యా సామగ్రిని వితరణ గావించి వారి దాన గుణాన్ని చాటుకున్నారు. పాఠశాలలోని 9,10 తరగతి చదువుతున్న 41 మంది విద్యార్థిని,విద్యార్థులకు గ్రామానికి చెందిన నవుడు జ్యోతి (వివోఏ)జామెట్రీ బాక్సులను వితరణ గావించి వారి సేవా గుణాన్ని చాటుకున్నారు.అదేవిధంగా గ్రామానికి చెందిన తొండవరపు రమణ(బండీలు) కుమారుడు తొండవరపు సురేష్ పాఠశాలలోని 3,4,5 తరగతులకు చెందిన 39 మంది విద్యార్థిని,విద్యార్థులకు డైరీలను అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. దాతలు సమకూర్చిన జామెంట్రీ బాక్సులు, డైరీలను మండల విద్యాశాఖ అధికారి పి. బాల భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.విద్యా సామాగ్రిని సమకూర్చిన దాతలకు విద్యార్థులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిదంగా ఎంఈఓ దాతలను అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బాల భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులను సాధించి, పాఠశాలలోని విద్యార్థులంతా ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులై ఇటు పాఠశాలకు అటు గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారికి పలు సూచనలు, సలహాలతో పాటు మెలుకువలను నేర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వానపల్లి గ్రామ సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ. ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేత

**ఒక్కొక్క ఎలక్ట్రిక్ స్కూటర్ ఖరీదు1.5 లక్షలు..**

**అమలాపురం కలెక్టరేట్ లో స్కూటర్లను అందించిన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ .**

అమలాపురం (**అఖండ భూమి**)



ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు.కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో నిర్వహించి న గ్రామసభలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ ఇద్దరికీ శనివారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎలక్ట్రిక్ స్కూటర్ల ను అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘంపాలెం కు చెందిన ఇళ్ల భగవాన్(దివ్యాంగుడు), తండ్రి ఇళ్ల శ్రీనివాసరావు, కు కొత్తపేట మండలం వాడపాలెం గ్రామాని కి చెందిన చింతపల్లి నాగమల్లే శ్వర కిరణ్ ,తండ్రి వెంకటేశ్వర రావు ,కు ఒక్కొకటి 1.5 లక్షల రూపాయలు విలువ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లను అంద చేశామన్నారు. వీరిరువురికి జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి సక్రమంగా డ్రైవింగ్ చేస్తున్నారని నిర్ధారణకు వచ్చిన తర్వాత వారు కోరిన రంగు గల స్కూటర్లను అందజేయడం జరిగిందన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. రోడ్డు నియమాలను పాటించా లని సూచించారు.లబ్ధిదారులు ఇద్దరు మాట్లాడుతూ తమపై దయతో అడగగానే ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇస్తామని హామీ ఇచ్చిన మరుసటిరోజే అంద జేయడం సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు,కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి వి సత్య నారాయణ, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు




ప్రకాశం: (**అఖండ భూమి**)

యర్రగొండపాలెం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు %ణతీ వీ% కృష్ణ మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషధారణతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చివరిగా ఉట్టి కొట్టడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# సారపాకలో మంచినీటి పైప్లైన్ పనులలకు శంకుస్థాపన చేసిన

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక,(అఖండ భూమి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇరవండి ప్రాథమిక పాఠశాలలో ఐటీసీ సహకారంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు..అనంతరం సారపాకలో ఐటీసీ సిసిఆర్ ఫండ్స్ తో సుమారు 90 లక్షల వ్యాయంతో నూతన మంచినీటి పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఐటిసి యాజమాన్యానికి వారికి ధన్యవాదాలు తెలిపారు. బూర్గంపహాడ్ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో..ఐటీడీఏ పీఓ రాహుల్,ఐటిసి హెచ్ఆర్ జిఎం.శ్యామ్ కిరణ్,హెచ్ఆర్ మేనేజర్ చంగాల్ రావు,ఎంపీడీవో జమాల రెడ్డి,సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి,ఐ.ఎన్.టి.సి అధ్యక్షులు మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహామ్మద్ ఖాన్,ఉప సర్పంచ్ పోతురెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ రామారావు,ఐ. ఎన్.టి.యు.సి నాయకులు యారం పిచ్చిరెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు,మాజీ మండల అధ్యక్షుడు పోలపల్లి సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కాటం వెంకటరమ రెడ్డి, కాంట్రాక్టర్ చంటి,ఇంగువ రమేష్, బాదం రమేష్ రెడ్డి, బాదం మణికంఠ రెడ్డి,రెడ్డి టి.ఎన్.టి.సి యూనియన్ ఐటీసీ అధ్యక్షులు హరిప్రసాద్,కాంట్రాక్టర్ దుర్గాప్రసాద్,కాంగ్రెస్ నాయకులు,చిరంజీవి, కీసర శ్రీను,మహమ్మద్ యాకుబ్ పాషా,ఓబుల్ రెడ్డి,మల్లు కృష్ణ,తాళ్లూరి జగదీష్ రావు,షరీఫ్, తాజుద్దీన్,మహిళ నాయకులు బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి,కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ సభ్యురాలు కామేశ్వరి దేవి,వెంకటరావమ్మ,గోనే రేణుక,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

## విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి: ఏ సి పీ రవికుమార్

బెల్లంపల్లి (అఖండ భూమి)






రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఉత్తరవుల మేరకు అలాగే డీసీపీ మంచిర్యాల అదేశానుసారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సేంట్ మేరీస్ హై స్కూల్ బెల్లంపల్లి నందు గంజాయి,మాదక ద్రవ్యాల వాడకం,వాటి వల్ల కలిగే నష్టాలపై మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించరూ. ఏ.సి.పి బెల్లంపల్లి మరియు సీ ఐ బెల్లంపల్లి రూరల్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.సి.పి రవికుమార్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ... గంజాయి తదితర మాదక ద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్,గుట్కా,ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసు కొనవద్దని చెప్పారు.బెల్లంపల్లి పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మినా,పీల్చిన తమ దృష్టికి తేవాలని,గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. మరియు విద్యార్థిని, విద్యార్థులు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు అందరూ స్నేహపూర్వక%శీ%గా ఉండాలని విద్యార్థినీ,విద్యార్థులు వారు చదువుకుంటున్న కాలేజీ కి, వారి ఇంటికి మంచి పేరు తీసుకు వచ్చే పనులు చేయాలని అవగాహన కల్పించినారు.ఇటీవల యాంటీ డ్రగ్స్ అనే అంశం పై నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేసారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఏ.రవికుమార్ ,ఏ.సి.పి బెల్లంపల్లి, అఫ్జాలుద్దున్,సీఐ బెల్లంపల్లి రూరల్,కాలేజీ ప్రిన్సిపాల్,విద్యార్థిని, విద్యార్థులు అలాగే బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నరూ...

# కొత్తపల్లి నరేష్ జయంతి సందర్బంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేత

బెల్లంపల్లి (అఖండ భూమి)



బెల్లంపల్లి పట్టణం రాంనగర్ బస్తీలో గల ప్రభుత్వ పాఠశాలకు అదే బస్తీకి చెందిన కొత్తపల్లి నరేష్ 33వ జయంతి పురస్కరించుకొని అయన జ్ఞాపకార్థం అతని సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్తపల్లి శ్యామ్ విద్యార్థులకు పుస్తకాలు,అదేవిధంగా పాఠశాలకు అవసరమైన గ్యాస్ బట్టి,ఒక ప్రేషర్ కుక్కర్ ను అందజేశారు.ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ...తన సోదరుడి జ్ఞాపకార్ధగా పాఠశాలకు అవసరమైన వస్తువులు వితరణ చేయడం ఎంతగానో ఆనందంగా ఉందన్నారు.శ్యామ్ కు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు...

# డాక్టరేట్ పట్టాను అందుకున్న పండిత్ వినీత పవన్..

**-సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా**

**-గతంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధుల నిర్వహణ**

**-మున్సిపల్ చైర్ పర్సన్ గా చేసిన వినీత**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ (అఖండ భూమి)




నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినీత పవన్ గుంటూరు లోని విజ్ఞాన్ యూనివర్సిటీ లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి పోమిడి గంటం చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గతంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నిర్వహించిన అనుభవం ఉంది. పి హెచ్డి చేయాలని విజ్ఞాన్ యూనివర్సిటీలో చేరి పట్టుదలతో చదివి డాక్టర్ డాక్టరేట్ పట్టా మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలుపొంది చైర్పర్సన్ గా చేశారు. డాక్టర్ రెట్ గా పట్టా పొందడంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# షరతుల రుణమాఫీ పై.. రైతుల కన్నెర్ర

**-షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్**

**-రోడ్డెక్కిన రైతన్నలు..మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి(అఖండ భూమి)






కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షరతులతో కూడిన రైతు రుణమాఫీని వ్యతిరేకిస్తూ శనివారం ఆర్మూర్. బాల్కొండ. నిజామాబాద్ రూరల్ మూడు నియోజకవర్గాల రైతులు ఐక్య కార్యాచరణ కమిటీ జేఏసీ ఇచ్చిన పిలుపు చలో ఆర్మూర్ మామిడిపల్లి చౌరస్తాలో రోడ్డు పై బైఠాయించి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేసి ఎకరానికి 7500 రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు బిజెపి..బిఆర్ఎస్ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. సంఘీభావం తెలుపడానికి వచ్చిన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లను రైతులు రాజకీయం చేయవద్దని వారిని అడ్డుకున్నారు. సంఘీభావం తెలపడానికి వచ్చామని రాజకీయం చేసేది లేదని చెప్పడంతో రైతులు సంఘీభావానికి ఒప్పుకున్నారు. వారు కూడా రైతులతో బైటయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులు రుణమాఫీ అడగలేదని రేవంత్ రెడ్డి ఏ ఎన్నికల్లో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి షరతులతో కూడిన రుణమాఫీ చేయడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి. ఎకరానికి 7500 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారంలోగా నిర్ణయం ప్రకటించాలని వారు డెడ్ లైన్ విధించారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు ఎలాంటి నిర్ణయం తీసుకున్న సంపూర్ణ మద్దతు ఉంటుందని రాజకీయ పార్టీల నాయకులు హామీ ఇచ్చారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జానహిత సేవ సమితి

బెల్లంపల్లి(అఖండ భూమి)






జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన జంగపల్లి స్వామికి వారి స్వగృహంలో జనహిత సభ్యులు 11,000/-చెక్ ని వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ...బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన జంగపల్లి స్వామి భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారని పనిలో ప్రమాదం జరిగి కాలు విరిగి నడవలేని పరిస్థితి లో ఉండి వైద్య ఖర్చులు మరియు కుటుంబ పోషణ భారంగా మారడంతో జనహిత సేవా సమితి ని సహాయం కోరడంతో దాతల సహకారం కోరి మానవతా మూర్తులు ద్వారా సమీకరించిన పదకొండు వేల రూపాయల (11,000/-)చెక్ ని జంగపల్లి స్వామి కి అందజేయడం జరిగిందని ఇందు కొరకు ఒక కుటుంబం ఆపదలో ఉన్నదని తెలియజేయగానే దాయార్థ హృదయం తో సహాయం అందించి సహకరించిన దాతలు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్,కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్,కార్యవర్గ సభ్యులు బియ్యాల గణేష్,గోపే స్వామి, బొలిశెట్టి సుధాకర్,నలిమెల వెంకటేష్,మోటపలుకుల అజయ్ మరియు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# అంబేద్కర్ భవనాన్ని కాపాడలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

బెల్లంపల్లి(అఖండ భూమి)






తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక బెల్లంపల్లి పురపాలక కమిషనర్ ని కలిసి అంబేద్కర్ భవన నిర్మాణానికి సింగరేణి సంస్థ ద్వారా మూడెకరాల స్థలం మంజూరు చేసినారని ఇట్టి స్థలంలో అంబేద్కర్ భవనిర్మాణం మధ్యలో ఆగి ఉండటం వలన ఈ స్థలంలో హోల్ సేల్ కూరగాయల వ్యాపారం ఇసుక,కంకర వ్యాపారులు అడ్డాగా మార్చుకొని కబ్జా చేయడానికి యత్నిస్తున్నారు.వారిని

అలాగే వదిలివేస్తే అంబేద్కర్ భవన నిర్మాణం కాకుండా అక్రమ దారుల అడ్డాగా ఏర్పడే అవకాశం ఉన్నందున వారిని వెంటనే ఖాళీ చేయించాలని,వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అడహక్ కమిటీ నాయకులు కుంభలా రాజేష్,దుర్గం గోపాల్, రత్నం ఐలయ్య,సబ్బని రాజనర్సు,బందెల మురళి, కొయ్యడ శ్రీనివాస్, పైడిమల్ల చంద్ర శేఖర్, మద్దెల గోపి,తదితరులు పాల్గొన్నారు...

# పి.ఎం.పి ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందజేత.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి)

పీఎంపీ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో. ఆర్థిక సాయం అందించడం జరిగినది ఇటీవల రోడ్డు ప్రమాదంలో. మరణించిన ఫరీద్ పేట్ శ్రీనివాస్ పి ఎం పి గారి కుటుంబమునకు కామారెడ్డి జిల్లా తరఫునుండా ఆర్థిక సాయం 33 వేల నాలుగు వందల రూపాయలు ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఫులగం మోహన్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాడి పల్లి బాలకిషన్ గౌడ్. ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాస్ జిల్లా. ఉపాధ్యక్షులు ఎస్. డిచారి మరియు. ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్. కార్యవర్గ సభ్యులు గడీల చంద్రకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.

ఏటూరునాగారం, (అఖండ భూమి)



ఏటూరు నాగారం మండల కేంద్రంలోని, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం, అర్ధరాత్రి సమయంలో దొంగలు ప్రవేశించి, హుండీ ఎత్తు కెళ్ళారు,పూజారి బాను ప్రకాశ్ శర్మ , ఉదయ%శీ% వచ్చి పూజ చేయడానికి చూడగా గుడి దేవాలయం ప్రధాన ద్వారం,తాళాలు పగలగొట్టి ఉన్నాయి. అనంతరం లోపలికి వెళ్ళి చూడగా హు0డి లేదు దేవస్థానం కమిటీ చైర్మన్ ప్రభాకర్ కు, పూజారి బాను ప్రకాశ్ శర్మ వెంటనే సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న స్థానిక, ఎస్ఐ తాజుద్దీన్ వెంటనే,తమ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.దేవస్థానం చుట్టుపక్కల పరిశీలించగా జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలోకి తీసుకెళ్లిన హుండీలో ఇరువై వేల రూపాయల పై చిలుకు కానుకలు తీసుకొని,హుండీని అక్కడే వదిలి వెళ్లారు.హుండి ని గుర్తించిన ఎస్సై.తాజోద్దీన్ తమ పోలీస్ సిబ్బందితో హూ%శీ%డి ని దేవాలయం కు తరలించారు.దేవాలయం సిసి ఫుటేజి లు , ఆలయం ఎదురుగా ఉన్న బ్యాంకు యొక్క సిసి ఫుటేజీ లను పరిశీలిస్తామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సకాలంలో విద్యార్థులకు బస్సులు నడిపించాలని ధర్నా





కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి)

కామారెడ్డి జిల్లా :బీబీపేట్ మండల కేంద్రంలో ఈరోజు విద్యార్థులు బీబీపేట్ స్ట్రీట్ లైట్ వద్ద బస్సులను నిలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు సరైన సమయంలో బస్సులు రాకపోవడం వల్ల మేము కళాశాలకు లేటుగా వెళ్లడం వల్ల క్లాసులు మిస్ అవుతున్నామని అందుకే ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించమని, ఎన్నిసార్లు డిపో మేనేజర్ కి చెప్పినా కూడా మమ్మల్ని పట్టించుకోవడంలేదని ఇలా అయితే మా చదువులకు ఆటంకాలు కలుగుతాయని అందుకనే ఈ ధర్నాని నిర్వహించామన్నారు.మార్నింగ్ 7 %శీ% 7:30 మాకు బసెస్ కావాలి అని మేము స్ట్రైక్ చేశాం డిపో లో కూడా లెటర్ రాసి ఇచ్చాం కానీ మాకు సహాయం చేయ లేదు అందుకే మేము ఇలా ఈరోజు స్ట్రైక్ చేశాం మాకు మార్నింగ్ మొత్తానికే బసస్ లేవు కావున మాకు బస్ కావాలి అని కోరుకుంటున్నాము ఇంటర్ విద్యార్థులకు చాలా ఇబ్బంది అవ్వుతుంది బస్ లేక చాలా కష్టం అవుతుంది కావున మళ్ళీ యధావిధిగా మాకు మార్నింగ్ శెట్టల్ గా ఇస్సనగర్ మరియు మలక్పూర్ బస్ కావాలి అని కోరుకుంటున్నాము ఇది మా వినతి

# కాంగ్రెస్ ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి.

## వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి.

## వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



సూర్యాపేట(అఖండ భూమి)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 26,27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట నియోజకవర్గ స్థాయిసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వ్యవసాయ కార్మిక పేదలందరికీ ఇంటి స్థలము ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచడం కోసం కనీస వేతన జీవోను తీసుకురావడం జరిగిందని,రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచడం కోసం వచ్చిన జీవోను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలమంతా సవరించలేదని వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిన కేసీఆర్ కు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, గుర్తు చేశారు . కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వేతన జీవోను సవరించి రోజు కూలి 600 రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు నమ్మి వ్యవసాయ పేదలంతా కాంగ్రెస్ కు ఓటు వేశారని కానీ నేటికీ ఆ జీవోను సవరించలేదుఅన్నారు. కొత్త జీవోను తీసుకువచ్చి వెంటనే కొత్త వేతన జీవోను అమలు చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఆర్థికంగా అభివృద్ధి కావడానికి వేతనాలు పెంచాలని రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామసభలు నిర్వహించి కూలీలకు న్యాయం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కార్మిక రంగానికి సంబంధించిన నిధులు పెంచడంలో ఉపాధి హామీ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు 15 శాతం కేటాయించాల్సి ఉండగా , నూటికి డెబ్బై శాతం ఉన్న ఆ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం పెత్తందారులకు కాంట్రాక్టర్లకు బడ్జెట్లో పెద్దపీట వేసి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా విస్మరించడం జరిగిందని, ఉపాధి హామీ చట్టానికి రెండున్నర లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా నామమాత్రం కేటాయింపులతో చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త ఉద్యమాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించటానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26, 27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్ల మేకల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఈదయ్య బాబు, ఉయ్యాల పారిజాత, తీగల లింగయ్య, గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామున్ని దర్శించుకున్న అటవీ, ట్రైకార్ చైర్మన్ లు

భద్రాచలం,(అఖండ భూమి)



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య,ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ లు శనివారం ఉదయం దర్శించుకున్నారు.ఆలయ అధికారులు,అర్చకులు వీరికి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ తయారు అమ్మవారిని, అభయాజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అధికారి రమాదేవి ఈ సందర్భంగా వీరిని ఆలయ మర్యాదలతో గౌరవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భావన నిర్మాణ కార్మికుల తో పాటు ఇతర కార్మికులు కార్మిక శాఖలో పేరు నమోదు చేసుకోవాలి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి)

ప్రతి ఒక్క భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు కార్మిక శాఖలో తమ పేరు నమోదు చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ అన్నారు.

శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశం మందిరంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమంపై జిల్లా స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం భవనం మరియు ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పుడు వాటి నిర్మాణానికి అయ్యే వ్యయం విలువలో ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా చట్ట ప్రకారంగా ప్రభుత్వ అధికారులు ఎవరైతే పనుల నిర్ణయించేవారు నిర్మాణమునకు అనుమతులు ఇచ్చే అధికారులు ఒక శాతం లేబర్ చెస్ వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని అన్నారు. ఈ విధంగా వసూలు చేసిన సెస్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల యొక్క సంక్షేమం కోసం ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ యందు 110 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తద్వారా వారు అనేక బెనిఫిట్స్ పొందుతారని తెలిపారు. నమోదు అయిన వారు సహజ మరణం పొందితే 1 లక్ష 30 వేల రూపాయల వరకు, ప్రమాదవశాత్తు మరణము పొందుతే 6 లక్షల 30 వేల రూపాయల వరకు వారి కుటుంబం లబ్ధి పొందవచ్చని, పాక్షికవైకల్యం కలుగుతే 3 నుంచి 5 లక్షల రూపాయల వరకు పొందవచ్చని అన్నారు. కార్మికుని కుమార్తె వివాహం కు 30 వేల రూపాయలు మరియు ప్రసూతి సహాయ పథకాలకు 30 వేల రూపాయల వరకు పొందవచ్చని అన్నారు. జిల్లా అధికారులు వారి వారి శాఖలలో నిర్మాణ పనులు జరిగినప్పుడు పని ప్రదేశాలను పరిశీలించి కార్మికులకు అవగాహన



కల్పించి కార్మిక శాఖలో కార్మికుల నమోదు జరిగేటట్టుగా చూడాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు పని ప్రదేశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కార్మికులను నమోదు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్మిక కమిషనర్ కోటేశ్వర్లు, సిపిఓ రాజారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, అన్ని ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# దాశరథి రంగ చార్యులు సాహితీ శ్రేష్ఠుడు,సాయుధ పోరాట యోధుడు.

## కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి)

నేడు ఆయనజయంతి.ఆయన ఒక రచయితనే కాదు ఒకఉద్య మనేత 1928 ఆగస్టు 24న ఖమ్మం జిల్లాలోని చిట్టెగూడెం లో జన్మించారు. ఆయన అన్న ప్రముఖ కవి సాయుధ పోరాట యోధుడు దాశరథి కృష్ణమాచా ర్యులు సాయుధ పోరాట కా లంలో ఉపాధ్యాయునిగా గ్రంథ పాలకునిగాపనిచేశారు.సికింద్రా బాద్ పురపాలక కార్పొరేషన్ లో 32 ఏళ్లు పనిచేసి పదవి విరమణ చేశారు. అసమాన తలకు అణచివేతకు నిలయం గామారిననాటినైజాంసమాజాన్ని గమనించి పెరిగిన రంగాచా ర్యులు 1945లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం లో క్రియాశీలకమైన పాత్ర పోషించారు. తండ్రి కుటుంబ కలహాల్లో భాగంగా తల్లిని, త న ను వదిలివేయడంతో అన్న తో పాటు ఉంటున్న రంగచా ర్యులకు ఆపై సాయుధ పోరా టంలో కృష్ణమాచార్యను అరెస్ట్ చేయడంతో చిన్న వయసు లో నే కుటుంబ బాధ్యతలు పడ్డా యి.దీని కారణంగా గ్రంథ పాల కునిగా, ఉపాధ్యాయునిగా పని చేస్తూనే ఆనాటి సమాజంలో అసమానతల గురించి ప్రజల ను చైతన్యపరిచారు. ఆ క్రమం లో రంగాచార్యుల కుటుంబం పై నైజాం ప్రభుత్వ అనుకూలూ రు దాడి చేసిన భయపడలేదు. పోరాటం కీలక దశకు చేరుకు న్నదశలో ఆయన కాంగ్రెస్ దళంలో చెరి సాయుధ పోరా టం లో పాల్గొన్నారు. ఈ క్రమం లో తుపాకీ బుల్లెట్ల దెబ్బతప్పిం చుకొని ప్రాణాపాయాన్ని కూడా ఎదుర్కొన్నారు .తెలంగాణ సాయుధ పోరాటం నాటి స్థితిగతులు, ఆ కాలంలోని దారుణమైన బానిస పద్ధతుల ను దాశరథి రంగాచార్యులు చిల్లర దేవుళ్ళు, మోదుగు పూలు ,జానపదం నవలాల్లో చిత్రీకరించారు. చిల్లర దేవుళ్ళ నవలలు సాయుధ పోరాటం ముందు స్థితిగతులు, మోదు గు పూలు నవలలు తెలంగాణ సాయుధ పోరాటం కాలం నాటి పరిస్థితులు జానపదంలో అక్ష రీకించారు. వట్టి కోట ఆళ్వార్ స్వామి ప్రజల మనిషి, గంగు వంటి నవల ద్వారా నాటి జీవ న చిత్రణ చేయాలనే ప్రయత్నం ప్రారంభించారు. ఆ నవల ప్రణా ళిక పూర్తికాకుండానే ఆయన మరణించారు. సాయుధ పోరా ట యోధులుగా సాహితీవేత్త లుగా ఇద్దరికీ సాన్నిత్యం ఉండే ది.పోరాటానికి కాలం పోరాట అనంతరం అనే విభజనతో నవల రాసి వారిద్దరు పంచుకు న్న వారే కావడంతో ఆళ్వార్ స్వామి మరణాంతరం ఆ బాధ్యతలను రంగాచార్యుల స్వీకరించారు .ఆ నవలా పరం పరలో తొలి నవలగా 1942 వరకు ఉన్న స్థితిగతులు చిల్లర దేవుల్లో కనిపిస్తాయి. నాణానికి మరోవైపు చూస్తే తెలంగాణ పో రాట ముగిసిన దశాబ్దికి కొంద రు నిజాం రాజును మహనీయు నిగా రాజ్య స్థితిగతులను ఆద ర్శ రాజ్యానికి నమూనాలుగా కీర్తించారని ఆరోగ్యాన్ని నాశ నం చేసుకొని ప్రాణాన్ని లెక్క చేయక నిజామును ఎదిరించిన తమకు ఆనాటి దుర్భర స్థితిగ తుల్ని ఇలా అభిమానిస్తుంటే ఆవేశం వచ్చిందని రంగాచార్య ఒక సందర్భంలో పేర్కొన్నారు. రాజ్యంలో బానిసల్లా జీవించిన ప్రజల స్థితిగతులను మానప్రా ణాలను దొరలు కదిలించిన తీరును ఆ నేపథ్యంలో ప్రపంచ మే ఆశ్చర్యపోయేలా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం, పోరాటా అనంతర స్థితిగతులు భావితరాలకై అక్షర రూపంగా భద్రపరిచినట్లుతెలిపారు.తొలత కమ్యూనిస్టు భావజాలంతో ప్రభావితమైన రంగాచార్యులు తథానంతర కాలంలో ఆధ్యాత్మి క భావాలను అలవర్చుకున్నా రు.ఈ నేపథ్యంలో రంగాచా ర్యులు శ్రీ మత్ రామాయణం, శ్రీ మహాభారతాలను సరళమై న తెలుగులో రచించారు. పాత్రికేయులు ఏబికె ప్రసాద్ హౌటల్ రూమ్ తో ఆత్మకథను జీవనయానం రచించారు. తొలిసారిగా నాలుగు వేదాలను తెలుగులో అనువాదించారు. దాశరథి రంగాచార్యులు చిల్లర దేవుళ్ళ నవలకు కేంద్ర సాహి త్య అకాడమీ పురస్కారం పొందారు.వేదాలను 1994న ఖమ్మంలో సాహితీ ఆరతి ఆధ్వ ర్యంలో వెండి కిరీటాన్ని పెట్టి రంగాచార్యుల దంపతులను సత్కరించారు. వేదానువాదం ఇతర విశిష్ట గ్రంథాల రచన సమయంలో విశేషమైన సత్కా రాలు సన్మానాలు జరిగాయి. దాశరథి రంగాచార్య 86ఏటా అనారోగ్యానికి గురై సోమాజి గూడలోని యశోద ఆసుప త్రి లో చికిత్స పొందుతూ 2015 జూన్ 8 సోమవారం రోజున కన్నుమూశారు. తెలుగు సాహి త్యానికి ఎనలేని సేవ చేసిన శ్రీ దాశరథి రంగాచార్య



గారికి ఆత్మకు శాంతి చేకూర్చాలని, మహాయోధుడు సాహితీవేత్త తెలంగాణ సాయుధ పోరాట యోధునికి నివాళులర్పిద్దాం.

# చెట్లని నాటుదాం... పర్యావరణాన్ని రక్షిద్దాం..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి



కర్నూలు ఆగస్టు 24 (అఖండ భూమి) : చెట్లను నాటుదాం పరిణావరణాన్ని రక్షిద్దామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సేవాధికార సంస్థ ఆవరణం మరి జిల్లా కోర్టు ఆవరణ నందు స్పోర్ట్స్ సొసైటీ వారి సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ధర్మో రక్షతి రక్షితః, వృక్షో రక్షితి రక్షితః, చెట్లని నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం, చెట్లను రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం, చెట్లని నాటుదాం ఆరోగ్యంగా ఉందాం, చెట్లను నాటి కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇతర న్యాయమూర్తులు బార్ ప్రెసిడెంట్ సెక్రటరీ మరి న్యాయవాదులు హాజరై మొక్కలు నాటారు.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైకోర్టును ఆశ్రయించిన హీరో నాగార్జున




(అఖండ భూమి) : ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు 200 మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా కూల్చివేతలు అక్రమంగా చేపట్టారు 2014లో అప్పటి ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు బిల్డింగ్ ని కూలుస్తామని హెచ్చరించారు ఎఫ్ టి ఎల్ లో బిల్డింగ్ ఉందని అప్పటి అధికారులు కూల్చేందుకు వచ్చారు. 2014లో హైకోర్టు ఎన్కన్వెన్షన్ పై ఆర్డర్ ఇచ్చింది. అప్పటికి ఇంకా ఎఫ్.టి.ఎల్ ను నోటిపై చేయలేదు కాబట్టి కూల్చే ముందు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# సాదు ముబారక్. కళ్యాణ లక్ష్మి. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన.

## ప్రభుత్వ. విప్ బీర్ల ఐలయ్య.



రా రాజపేట మండలం. ఆగస్టు 24. (అఖండ భూమి) శాదు ముబారక్. కళ్యాణ .లక్ష్మి. సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి చెక్కులను ఆలేరు నియోజకవర్గంలోని. 8 మండలాల లబ్ధిదారులకు. 27 మంది లబ్ధిదారులకు. 96 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులను అందజేసినా. ఇందులో భాగంగా. రాజపేట మండల. కింద. గ్రామాలకు చెందిన. లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో. రాజపేట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. నమ్మిలే మహేందర్ గౌడ్. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పొట్టిలంక నుంచి కడియపులంక వరకు బోటు విహారం.

## జిల్లా కలెక్టర్ ప్రశాంతి.





కడియం (అఖండ భూమి):జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా కడియం మండలం పొట్టిలంక గ్రామం నుంచి కడియపులంక వరకు మెయిన్ కెనాల్ లో బోటింగ్ విహారం చేసే విధానంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్యాటకశాఖ అధికారులతో కలిసి కడియం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జిల్లా పర్యటక అధికారులకు సూచనలు చేస్తూ తూర్పుగోదావరి జిల్లాలో పర్యాటకపరంగా మరింత అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తగిన ప్రతిపాదనలను అందజేయాలన్నారు. అందులో భాగంగా ఎకో టూరిజంపై రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఇటీవల కడియపులంక నర్సరీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారన్నారు. మరింత మంది పర్యాటకులను ఆకర్షించే రీతిలో బోటింగ్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. అందుకు అనుగుణంగా పొట్టిలంక గ్రామం నుంచి కడియపులంక గ్రామం వరకు కెనాల్ లో బోటింగ్ కు అనుగుణంగా ప్రతిపాదనలను, డిపిఆర్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలకు ముందుగానే ఈ ప్రాంతంలో పర్యాటకపరంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం తో ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అందులో భాగంగా సుందరీకరణ, గ్రీనరీ, ఆర్చింగ్ పాయింట్స్, రెస్టారెంట్ తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట పర్యాటక శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి. స్వామి నాయుడు, జిల్లా టూరిజం అధికారి పి. వెంకటాచలం, తహసిల్దార్ కె. పోసి బాబు, ఎంపిడిఓ కె. రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ .ఎస్. పార్టీ. ఆధ్వర్యంలో. రైతు రుణమాఫీ. ధర్నా కార్యక్రమం.

## ఎలాంటి షర్తులు. లేకుండా రుణమాఫీ చెయ్యాలి. మాజీ మంత్రి హరీష్ రావు.



ఆలేరు మండలం. ఆగస్టు 23. (అఖండ భూమి) : ఆలేరు మండలం. ఆలేరు పట్టణ కేంద్రంలోని. వేణు కాంప్లెక్స్. అంబేద్కర్ విగ్రహం వద్ద. బి ఆర్ ఎస్ పార్టీ. ఆధ్వర్యంలో. ఈరోజు రైతుల రుణమాఫీ ధర్నా. కార్యక్రమాన్ని ఈ ముఖ్య అతిథిగా విచ్చేసిన. బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీమంత్రి. హరీష్ రావు మాట్లాడుతూ రైతులందరికీ. ఎలాంటి షరతులు లేకుండా. రుణమాపిచేయాలని. గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో. రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. ఈరోజు. ఒక్క రైతుకు కూడా. ఇప్పటివరకు రైతుబంధు పథకం కిం కింద. రైతు ఖాతాలో. రైతు బంధు రైతుబంధు డబ్బులు వెయ్యలేని కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలకు మోసం చేశారని. ఇచ్చిన హామీల ఆరు గ్యారెంటీ పథకాలను. ఒక్క గ్యారెంటీ పథకాలు కూడా. అమలు చేయలేదని అన్నారు. ఉచిత మహిళా బస్సు అని పెట్టి. మహిళలకు రోజురోజుకు ఒకరిపై ఒకరు చేయి వేసుకొని దాడికి దిగుతున్నారని. సంతోషంగా ప్రయాణం చేస్తలేరని. రోజు ఆర్టీసీ బస్సులలో మహిళలకు రోజు ఒక పంచాయతీలు కొట్లాటలు జరుగుతున్నాయనన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చినారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 నెలల నుండి కరెంటు కోతలు వస్తున్నాయని అన్నారు.రైతు బంధు పథకం తెచ్చినారు రైతు రుణమాఫీ చేసినారు రైతులకు కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చినారు రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకొని పరిపాలన చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా. రైతు రుణమాఫీ ధర్నాలు చేపడుతున్నామని అన్నారు తక్షణమే. అందరికీ రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో. ఇంకా మునుముందు కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాస్తారోకులు ధర్నాలు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడతామని మాజీ మంత్రి.హరీష్ రావు అన్నారు. కార్యక్రమంలో. మాజీ. ఎమ్మెల్యే .గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే. బూడిద బిక్షమయ్యగౌడ్. రాష్ట్ర టాస్క్ కాబా. వైస్ మాజీ. చైర్మన్. పిఏసిఎస్ జిల్లా మాజీ.చైర్మన్.గొంగిడి. మహేందర్ రెడ్డి గుండాల. మాజీ .జడ్పిటిసి. మోహన్ రెడ్డి. కల్లూరి. రామచంద్రారెడ్డి. మున్సిపల్ చైర్మన్. వస్పరి శంకరయ్య. పి.ఎ.సి.ఎస్ చైర్మన్. మొగల .గాని. మల్లేశం గౌడ్. ఏం .సి మాజీ. డైరెక్టర్ లు.పత్తి వెంకటేష్. దెయ్యాల సంపతు.కోరుకొప్పల .కిష్టయ్య గౌడ్. కుంద సంపత్ .పి.ఎ.సి.ఎస్ .డైరెక్టర్. కృష్ణంరాజు గౌడ్. బి ఆర్ ఎస్ యూత్ నాయకులు. ఆరె పాండుగౌడ్. బాల్రాజ్. ఐలి. కృష్ణ. రామకృష్ణ. దార సురేష్.

# రైతు బాగుండాలి అంటే వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ కూడా ఉండాలి.

## దుళ్ళ గ్రామంలో పశువుల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల.





కడియం (అఖండ భూమి):కడియం మండలం దుళ్ళ గ్రామంలో పశువుల ఆసుపత్రి మరియు రైతు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రైతు బాగుండాలి అంటే వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ కూడా ఉండాలని, ఈ రోజు పాడి పరిశ్రమ రైతుకి ఆదాయ మార్గంలో ఎంతో చేదోడువాదోడుగా ఉంటుందని, ప్రభుత్వం పశుసంవర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి సారించి 87 రకాల పథకాలు అమలు చేస్తుందని, ఈ పథకాలని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం తన బాధ్యతగా పశు సంరక్షణ కోసం ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారం అందించేలా పశువలకు ఇన్సూరెన్స్ కూడా చేస్తుందని, గత ప్రభుత్వం కనీసం ఇన్సూరెన్స్ లు కూడా చేయకుండా నిర్వీర్యం చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పశుసంవర్ధక శాఖలో అనేకమైన ఆలోచనలు చేసి పశువులు పెంపకం, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం తద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని గోరంట్ల అన్నారు. పశువులకు ఆసుపత్రి నందు టీకాలు, మందులు ఉచితంగా అందించబడుతున్నాయని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి వెలుగుబంటి ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, పార్టీ నాయకులు ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, గుర్రపు సత్యనారాయణ, కొండపల్లి పట్టియ్య, చెల్లుబోయిన శ్రీనివాస్, బోడపాటి గోపి, ముద్రగడ జమ్మి, పంతం గణపతి, డి.ఎ.హెచ్.ఓ శ్రీనివాసరావు, డి.డి వెంకటేశ్వరరావు, ఎం.పీ.డీ.వో రత్నకుమారి, ఏ.డి రవి వర్మ, డాక్టర్ శ్రీరామ్, ఏ.వో ద్వారకాదేవి, కంటిపూడి శీను, తూము శ్రీను, సూరపురెడ్డి భరత్, మెర్ల అయ్యప్ప, చిట్టూరి అమ్మిరాజు, ప్రత్తిపాటి రామారావు చౌదరి, మర్రెడ్డి రమేష్, ఆదిమూలం సాయి, పాతూరి రాజేష్, కాయలు సత్యనారాయణ, ముత్తాబత్తుల విజయ, బోడపాటి రాజేశ్వరి, కొత్తపల్లి శ్రీరామ్, గోపి ప్రసాద్, గోరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక వాయిదా

## జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్



కర్నూల్ ఆగస్టు 24 (అఖండ భూమి) : ఆగస్టు 26 తేదీ సోమవారం కృష్ణాష్టమి పండుగ సంధర్బంగా కర్నూలు కొత్తపేటలో ని కర్నూల్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమము"ను తాత్కలిక వాయిదా వేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ , ప్రయాసలతో కర్నూల్, కొత్తపేటలోని- కర్నూలు టు టౌన్ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జరగబోయే జిల్లా ఎస్పీ గారి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తల్లి స్వార్జిత ఆస్తి పై పిల్లలకు హక్కులు ఉండవు : హైకోర్టు



తల్లి స్వార్జిత ఆస్తి పై పిల్లలు హక్కులు కోరలేరని, ఇష్టమైన వారికి కానుకగా ఇచ్చే అధికారం ఆమెకు ఉందని హైకోర్టు తేల్చి చెప్పింది. తన తల్లి ఆస్తిలోని మూడోట వంతు వాటాను పెద్ద కుమారుడికి గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ చేయడాన్ని సమర్ధిస్తూ సివిల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో చిన్న కుమారుడు పిటీషన్ దాఖలు చేశారు.వాదనలు విన్న ధర్మాసనం పై విధంగా తీర్పునిచ్చింది. ఆస్తి యజమానిగా తల్లి గిఫ్ట్‌డీడ్ ఇవ్వడాన్ని సమర్థిస్తూ తీర్పు వెలువరించింది.

# ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.



రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో వర్షాలు. కోనసీమ, ఉభయగోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు. తీరం వెంబడి గంటకు 35-45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు.మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణశాఖ హెచ్చరిక.